తరణం

# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా గురు పూజోత్సవం

కడప, సెప్టెంబరు 05(తరణం ప్రతినిధి):

ఎందరో విజ్ఞానవంతులను,శాస్త్రవేత్తలను మరియు ఉత్తమ పౌరులను సమాజానికి అందిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది అని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రధాన ఆచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ గారు అన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య మరియు ఎన్ ఎస్ ఎస్ అధికారి రమేష్ నాయుడు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని అంతే కాకుండా సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ యోగాఆంజనేయులు, విశ్వనాథ రావు, రామకృష్ణ, శ్రీధర్ మూర్తి, చెన్నకేశవరెడ్డి, రమేష్ , సుధాకర్ మొదలైన వారు పాల్గొన్నారు.



ఈనాడు
epaper.eenadu.net



కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో..

Date : 06/09/2020 EditionName : ANDHRA PRADESH( KADAPA ) PageNo : 05

# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎందరో విజ్ఞాన వంతులను, శాస్త్రవేత్తలను, ఉత్తమపౌరులను సమాజానికి అందిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ నీలయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి రమేష్‌నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని అంతేకాకుండా సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.యోగాంజనేయులు, విశ్వనాథరావు, రామకృష్ణ, శ్రీధర్‌మూర్తి, చెన్నకేశవరెడ్డి, రమేష్, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

# బహుముఖ ప్ర

**కడప విద్య, పులివెందుల, కమలాపురం బృందాలు:** ఎందరో విజ్ఞానవంతులు, శాస్త్రవేత్తలు, ఉత్తమ పౌరులను సమాజానికి అందిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని పలువురు వక్తలు కొనియాడారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కడప, కమలాపురం, పులివెందుల నియోజకవర్గాల్లో విద్యాలయాలు, కళాశాలలు, పార్టీ కార్యాలయాలు, ఉపాధ్యాయ సంఘాలు ఇతర కార్యాలయాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, వక్తలు ఉపాధ్యాయులే జాతి నిర్మాతలన్నారు. తరగతి గదుల్లోనే దేశభవిష్యత్తు ఉందని ఉపాధ్యాయులు చాటి చెప్పారని వారందరికీ గురు పూజోత్సవ శుభాకాంక్షలని తెలిపారు.

Date : 06/09/2020 EditionName : ANDHRA PRADESH( KADAPA ) PageNo : 05



సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

## సర్వేపల్లి బాటలో నడుద్దాం

ఎందరో విద్యార్థులను విజ్ఞానవంతులుగా, శాస్త్రవేత్తలుగా, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఆదర్శప్రాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డా. రవీంద్రనాథ్ అన్నారు. శనివారం కళాశాలలో సర్వేపల్లి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయవృత్తిలో ఉంటున్న మనమందరం సర్వేపల్లి చూపిన బాటలో నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి డా. ఆర్. నీలయ్య, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి రమేష్‌నాయుడు, అధ్యాపకులు యోగాంజనేయులు, విశ్వనాథరావు, రామకృష్ణ, శ్రీధర్‌మూర్తి, చెన్నకేశవరెడ్డి, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

**ప్రజాశక్తి - కడప**

ఎందరో విజ్ఞానవంతులను, శాస్త్రవేత్తలను, ఉత్తమ పౌరులను సమాజానికి అందిస్తున్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నదమైందని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిపి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్యఎన్ఎస్ఎస్ అధికారి రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని, సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పేర్కొ న్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ యోగా ఆంజనేయులు, విశ్వనాథరావు, రామకృష్ణ, శ్రీధర్‌మూర్తి, చెన్నకేశవరెడ్డి, రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.

Sun, 06 September 2020
epaper.prajasakti.com/c/54740933